# పిచ్చి - పెళ్ళి.

"హు హు హు అమ్మా! చలిగావుందే నీ చీర చెంగేనా కప్పవే!"

"చిరిగి జీరండాలయింది బాబూ! అదేమి చలి ఆపుతుందబ్బా!"

"అమ్మా! నాన్నేగా చీరలూ దుప్పట్లూ నేసేదీ? మరి మనకే ఎందుకు లేవూ?"

"అవన్నీ మనం కూలికి నేస్తాంబాబూ! కొనడానికి డబ్బులు కావద్దూ"

"నాన్న బట్టలునేస్తే డబ్బొస్తుందిగా? మరి నెయ్యకూడదూ?"

"కొనేవాళ్లు లేక గుడ్డలు బేళ్లకు బేళ్లు మిగిలి పొయ్యాయట. యింకా నేసి ఏంచేసుకుంటారూ?"

"అమ్మా! గుడ్డలు అందరికీ ఎక్కి దక్కిగా వుండి కొనటం మానేశారా? మరి మనకీ, వాళ్లకీ, యింకావాళ్లకీ చాలా మందికి గుడ్డల్లేవుగా?"

"గుడ్డలు ఎక్కువై కాదు కొనలేకపోడం-డబ్బుల్లేక బాబూ!"

"పని చెయ్యకపోతే ఎవ్వరికీ డబ్బులు రావుగా ?"

"ఔను"

"డబ్బులు రాకపోతే ఎవ్వరమూ కొన లేంగా ?"

"ఔను"

"ఎవ్వరూ కొనకపోతే ?"

"అలాగే వుండిపోతాయి."

"అలాగే వుండిపోతే ఎవ్వరికీ పనిదొరక దుగా ?"

"ఔను"

"పని దొరక్కపోతే డబ్బులు రావు. డబ్బులు లేకపోతే అవి అమ్మకం కావు. అవి అమ్మకం అయ్యే దాకా ఎవ్వరికీ పనులులేవు. పనులులేకపోతే...?"

"పిచ్చి కుదిరితేగాని..."

"హు-హు-హు-అమ్మో చలిగావుందే !-"

---